మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 263
పేజీలు : 4

సోమవారం
20.04.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



Digital, tmedia.net.in

T MEDIA
(TELUGU DIGITAL)

A leading platform in digital media, progressing ahead while operating in compliance with the Government of India's IT Ethics Code.

THIS E-PAPER IS OFFERING
DISTRICT-WISE
FRANCHISE OPPORTUNITIES.

INTERESTED INDIVIDUALS
MAY CONTACT US.

CALL: 8919710365

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN


## యూఎస్-ఇరాన్ మధ్య

# రెండో రౌండ్ చర్చలు



- ట్రంప్ వచ్చే అవకాశం
- పాక్‌లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు!

**టీ మీడియా ,ఏప్రిల్ 19, ఢిల్లీ బ్యూరో :** అమెరికా, ఇరాన్ మధ్య రెండో రౌండ్ చర్చలు గురించి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, పాకిస్థాన్ మాత్రం విదేశీ ప్రతినిధుల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. వాస్తవానికి ఇరాన్, యూఎస్ మధ్య పాక్ వేదికగా ఏప్రిల్ 11, 12 తేదీల్లో ప్రత్యక్ష చర్చలు జరిగాయి. కానీ ఆ చర్చలు ఇరుదేశాల మధ్య ఎలాంటి ఒప్పందం కుదరకుండానే ముగిశాయి. దీంతో ఇస్లామాబాద్‌లో ఆ రెండు దేశాల మధ్య మరో రౌండ్ చర్చలు జరిపించేందుకు పాక్ తనదైన రీతిలో దౌత్య ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇందుకోసం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సౌదీ అరేబియా, ఖతార్, తుర్కియేలలో పర్యటించారు. మరోవైపు పాక్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ 3 రోజుల పాటు ఇరాన్‌లో పర్యటించారు.

### భారీ భద్రతా ఏర్పాట్లు

యూఎస్?, ఇరాన్ మధ్య ఇంకా రెండో రౌండ్ చర్చల గురించి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, పాక్ మాత్రం భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. రాజధాని ఇస్లామాబాద్?లో ముందస్తు భద్రతా ప్రోటోకాల్స్?ను అమలు చేస్తున్నారు. అంతేకాదు రాజధానికి ఆనుకొని ఉన్న రావల్పిండి నగరమంతటా 10వేల మందికి పైగా పోలీసులను, 600కు పైగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు 'ఎక్స్?ప్రెస్ ట్రిబ్యూన్?' అనే పత్రిక పేర్కొంది. అంతేకాదు ఆదివారం అర్ధరాత్రి నుంచి నూర్? ఖాన్ ఎయిర్?బేస్?, ఇస్లామాబాద్? అంతర్జాతీయ విమానాశ్రయం చుట్టుపక్కల ఉన్న పలు సున్నితమైన ప్రాంతాలను దిగ్బంధం చేయనున్నట్లు అధికారులు



ప్రకటించారు. నూర్? ఖాన్ ఎయిర్?బేస్? రావల్పిండిలో ఉండగా, ఇస్లామాబాద్? అంతర్జాతీయ విమానాశ్రయం పంజాబ్?లోని అటక్? జిల్లా పరిధిలోకి వస్తుంది. అందువల్ల ప్రయాణికులు ఇస్లామాబాద్? చేరుకోవాలంటే రావల్పిండి జిల్లా గుండా వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఇరాన్?తో జరిగే శాంతి ఒప్పందంపై సంతకం చేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? పాకిస్థాన్?కు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు రావల్పిండిలో ఇంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

### భారీ ఆంక్షలు

ఇక విదేశీ ప్రతినిధుల విమానాలకు ఎలాంటి ముప్పు కలగకుండా, రావల్పిండిలో డ్రోన్స్, పావురాలను ఎగరవేయడం, గాలిలోకి కాల్పులు జరపడం వంటి చర్యలపై పూర్తిగా నిషేధం విధించారు. ముఖ్యంగా నూర్?ఖాన్ ఎయిర్?బేస్?, ఇస్లామాబాద్? ఎయిర్?పోర్ట్? పరిసరాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించినట్లు పోలీసు అధికారులు ధ్రువీకరించారు. అంతేకాదు భద్రత పర్యవేక్షణలో భాగంగా భవనాల పైకప్పులపై కూడా పోలీసులను మోహరించనున్నామని చెప్పారు. న్యూటౌన్, సాధిఖాబాద్?, చక్లాలా పోలీస్? స్టేషన్ల పరిధిలోనూ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లోని రెస్టారెంట్లు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు మూసివేయాలని అధికారులు ఆదేశించారు. వీటితోపాటు విదేశీ ప్రతినిధులు వచ్చినప్పుడు ఈ ప్రాంతాల్లోని పార్కులు, బ్యూటీ పార్లర్లు, మార్కెట్లు, స్నూకర్ క్లబ్బులు, ఫిట్?నెస్? సెంటర్లు, పాన్? షాపులు, కియోస్కులు, సెలూన్లు, బ్యాంకులు, బేకరీలను కూడా మూసివేయాలని నిర్ణయించారు. అయితే ప్రజా రవాణా, గూడ్స్? ట్రాన్స్?పోర్టు నిలిపివేతపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. విదేశీ ప్రతినిధులు రాకపోకల దృష్ట్యా ఈ అసాధారణ భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు ఓ పోలీసు ప్రతినిధి తెలిపారు. రావల్పిండి సిటీ పోలీసు ఆఫీసర్ సయ్యద్ ఖాలిద్ మహమూద్? హందానీ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పకడ్బందీ భద్రత ఏర్పాట్లు గురించి ఆదేశాలు జారీ అయ్యాయని సదరు అధికారి చెప్పారు.

### బాలబాలికలనూ వదల్లేదు

ఇక రావల్పిండిలోని బాల, బాలికల హాస్టళ్లను కూడా మూసివేస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఇస్లామాబాద్?లోని సున్నితమైన మార్గాల్లో కూడా భద్రతను హై అలర్ట్?లో ఉంచారు. ఆ మార్గాల్లో ఉన్న భవనాల యజమానుల నుంచి భద్రత ధ్రువీకరణ పత్రాలను తీసుకునే ప్రక్రియను ప్రారంభించారు. ఈ మార్గాల్లో పార్కింగ్?పై పూర్తిగా నిషేధం విధించనున్నారు. ఇతర ప్రాంతీయుల ప్రవేశాన్ని అనుమతించరు. హోటళ్లు, గెస్ట్?హౌస్?లు తమ అతిథుల పూర్తి రికార్డులను ఉంచుకోవాలని, రోజువారీ నివేదికలను సంబంధిత పోలీసు స్టేషన్?లో సమర్పించాలని సూచించారు. మరోవైపు భవనాల పైకప్పులు, బాల్కనీలు, కిటికీల నుంచి చూడడం, వాటిపై తిరగడం లాంటి వాటిని కూడా పరిమితం చేశారు. ఆజ్ఞల ఉల్లంఘన జరిగితే భవన యజమానిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే తమకు తెలియజేయాలని పౌరులకు సూచించారు. ఇదంతా సరే కానీ, ఇప్పటి వరకు యూఎస్?, ఇరాన్ మధ్య రెండో రౌండ్? చర్చల గురించి ఎలాంటి స్పష్టత లేదు. వాస్తవానికి అమెరికా, ఇరాన్? మధ్య ఉన్న కాల్పుల విరమణ ఒప్పందం ఏప్రిల్? 22తో ముగియనుంది. ఈ నేపథ్యంలో సోమవారం చర్చలు జరిగే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలను అధికారిక వర్గాలు తోసిపుచ్చాయి.

# గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- ఆ ఇద్దరి పేర్లు ఆమోదించాలని విజ్ఞప్తి



**టీ మీడియా ,ఏప్రిల్ 19, హైదరాబాద్ బ్యూరో :**

పెండింగ్‌లో ఉన్న ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రొఫెసర్.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా అజారుద్దీన్ కొనసాగుతున్నారు. ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు ఆరు నెలలు పూర్తి కానుంది. 6 మాసాల్లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఉండాల్సిన అవసరం ఉంది. గవర్నర్ ఆమోదించకపోతే ఈ నెల 30 తర్వాత అజారుద్దీన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే గవర్నర్‌ను సీఎం కలిసినట్లుగా తెలిసింది. దీంతో పాటు విద్యారంగానికి సంబంధించి పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లుగా ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్?లో పేర్కొంది.

### విద్యారంగానికి సంబంధించిన అంశాలపై చర్చ

తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును పట్టి పిడిస్తున్న డ్రగ్స్? మహమ్మారిని అంతం చేయడమే లక్ష్యంగా లోక్?భవన్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలంగాణ యువతను,విద్యా వ్యవస్థను మాదకద్రవ్యాల బారి నుంచి రక్షించేందుకు ప్రభుత్వం, లోక్ భవన్ కలిసి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. దాదాపు గంటకు పైగా సాగిన ఈ సమావేశంలో గవర్నర్ పలు నిర్మాణాత్మక సూచనలు చేశారని ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. విద్యార్థులు విద్యాసంస్థల్లో అడుగుపెట్టే తొలి రోజే డ్రగ్స్?కు వ్యతిరేకంగా దృఢ నిశ్చయంతో ఉండాలని గవర్నర్ సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ పొందే సమయంలోనే 'మేము మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాం వాటిని ప్రోత్సహించం' అని విద్యార్థుల నుంచి అధికారికంగా ప్రమాణ పత్రం తీసుకోవాలని సూచించారు.

### సీఎంకు పలు కీలక సూచనలు చేసిన గవర్నర్

విద్యాసంస్థల్లో కేవలం చదువు మాత్రమే కాకుండా, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం అవగాహన కల్పించాలని, విద్యార్థులతో సామూహిక ప్రమాణాలు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డికి గవర్నర్? సూచించారు. మాదకద్రవ్యాల నివారణపై రాష్ట్రస్థాయిలో చైతన్యం తీసుకురావడానికి జూన్ 12న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గవర్నర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు, యువతకు డ్రగ్స్ లేని సమాజం ప్రాముఖ్యతను వివరించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలపై రేవంత్ రెడ్డితో గవర్నర్ చర్చించారు. కేవలం డ్రగ్స్ అంశమే కాకుండా, రాష్ట్రంలోని విద్యా రంగంలో మౌలిక వసతులు, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న విద్యావేత్తల పోస్టులు, ఉన్నత విద్యా ప్రమాణాల మెరుగుదలపై భేటీలో చర్చకు వచ్చినట్లుగా తెలిసింది. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా విద్యా సంస్థల పనితీరు ఉండాలని పేర్కొన్నారు.గవర్నర్ చేసిన ప్రతిపాదనల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఆయన సూచించిన విధంగా అడ్మిషన్ల సమయంలో అఫిడవిట్లు తీసుకోవడం, విద్యార్థులతో ప్రమాణం చేయించడం వంటి అంశాలను తక్షణమే అమలు చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జూన్ 12న జరగబోయే కార్యక్రమానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

### ఎమ్మెల్సీల నియమాకం విషయంలో

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి నెలకొన్న ఉత్కంఠను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో కొనసాగుతున్న మహమ్మద్ అజారుద్దీన్ పదవికి ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. రాజ్యాంగం ప్రకారం, ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ కాకుండా మంత్రిగా ప్రమాణం చేసిన వ్యక్తి, ఆరు నెలల లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఎన్నిక కావాలి. అజారుద్దీన్ మంత్రి పదవి చేపట్టి ఈ నెల 30 నాటికి ఆరు నెలలు పూర్తి కానున్నాయి. ఒకవేళ ఈలోగా గవర్నర్ ఆయన ఎమ్మెల్సీ నియామక ఫైల్‌పై సంతకం చేయకుంటే, ఆయన తన మంత్రి పదవిని కోల్పోయే ప్రమాదం ఉంది.శనివారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గవర్నర్‌ను కలిసి రాజ్యాంగపరమైన చిక్కులు రాకుండా వివరణ ఇచ్చారు. గతంలో కోర్టులో ఉన్న సాంకేతిక ఇబ్బందులు తొలగిపోయినందున, తక్షణమే ఆమోద ముద్ర వేయాలని గవర్నర్?ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

# 3 గంటల్లోగా ఫేక్ కంటెంట్ తొలగించాలి

- రాజకీయ పార్టీలకు ఈసీ సూచన

**టీ మీడియా , ఏప్రిల్19, ఢిల్లీ బ్యూరో :**



తమిళనాడు, కేరళ, బంగాల్, అసోం, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన చేసింది. తమ దృష్టికి వచ్చిన 3 గంటల్లోగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల నుంచి నకిలీ కంటెంట్‌ను రాజకీయ పార్టీలు తొలగించాలని పునరుద్ఘాటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో మార్చి 15న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించినప్పటి నుంచి ఇప్పటిదాకా 11వేలకుపైగా ఫేక్ కంటెంట్‌లతో కూడిన సోషల్ మీడియా పోస్ట్‌లు, యూఆర్‌ఎల్‌లను గుర్తించి చర్యలు తీసుకున్నామని ఈసీ వెల్లడించింది.ఆయా ఫేక్ కంటెంట్‌లను తొలగించి, వాటిని పోస్ట్ చేసిన వారిపై పోలీసు స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌లను నమోదు చేయించామని ఈసీ పేర్కొంది. వీటిపై బాధ్యుల నుంచి వివరణలు, ఖండనలను స్వీకరించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. సోషల్ మీడియా, ఏఐ జనరేటెడ్ కంటెంట్‌లతో ముడిపడిన చట్టపరమైన నిబంధనలను రాజకీయ పార్టీలన్నీ తు.చ తప్పకుండా పాటించేలా ఎన్నికలు జరుగుతున్న అన్నిచోట్లా

మిగతా 3లో..

**టీ మీడియా , ఏప్రిల్19, కట్టనార్‌పట్టి:** తమిళనాడులోని ఓ ప్రైవేటు బాణసంచా కర్మాగారంలో ఘోర ప్రమాదం సంభవించింది. విరుద్ నగర్ సమీపంలోని కట్టనార్‌పట్టిలో ఉన్న ఓ బాణసంచా తయారీ పరిశ్రమలో ఆదివారం మధ్యాహ్న సమయంలో ఫ్యాక్టరీలో భారీ పేలుడు జరగడంతో 22 మంది మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. బాణాసంచా

# బాణసంచా పరిశ్రమలో పేలుడు

## 22 మంది మృతి



పేలుడు ధాటికి కలిగిన ప్రకంపనలు 10 కి.మీ దారం వరకు విస్తరించాయని స్థానికులు చెబుతున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రస్తుతం సహాయక

మిగతా 3లో..




# జేఎన్‌టీయూహెచ్ తనిఖీల్లో అవినీతి పర్వం

• అడిగినంత ఇస్తేనే అనుమతికి సిఫార్సు!




**టీ మీడియా ,ఏప్రిల్ 19, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఇంజినీరింగ్, మేనేజ్?మెంట్, ఫార్మసీ? కళాశాలలపై జేఎన్?టీయూహెచ్? ఆచార్యులు తనిఖీలు నిర్వహిస్తారు. ఈ వ్యవహారం కొందరు ఆచార్యులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ముఖ్యంగా వర్సిటీలో కీలక పదవిలో ఉన్న ఓ ఆచార్యుడు వస్తున్నారంటే కాలేజ్ యజమానులు వణికిపోతున్నారు. ఆయన కాలేజీలో అడుగుపెడితే రూ.4 లక్షలు ముట్టజెప్పాల్సిందే అంటూ తలలు పట్టుకుంటున్నారు. ఇవ్వకుంటే కనీస నిబంధనలు పాటించడంలేదని, వసతులు లేవని జేఎన్?టీయూహెచ్?కు సిఫార్సు చేస్తారని, జేఎన్?టీయూహెచ్ అనుబంధ గుర్తింపు రాకపోవచ్చని భయపెడుతున్నారు. దీంతో కళాశాల యజమానులు ఆయన అడిగినంత ఇచ్చేస్తున్నట్లు తెలుస్తోంది.

**జేఎన్?టీయూహెచ్? అనుబంధ గుర్తింపునకు**
ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందు జేఎన్?టీయూహెచ్? తమ పరిధిలోని కళాశాలల్లో మౌలిక వసతులను, కళాశాల స్థితిగతులను పరిశీలించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం కళాశాలలో అన్ని వసతులు ఉంటే జేఎన్?టీయూహెచ్? అనుబంధ గుర్తింపు ఇస్తుంది. దీనికోసం ఇద్దరు లేదా ముగ్గురు ఆచార్యులతో నిజ నిర్ధారణ కమిటీ (ఎఫ్?ఎఫ్?సీ)లను ఏర్పాటు చేస్తారు. అయితే ఈ విద్యా సంవత్సరానికిగాను ఈ నెల 10 నుంచి వర్సిటీ పరిధిలోని కళాశాలల తనిఖీలు మొదలయ్యాయి. ఈ తనిఖీలు ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగనున్నాయి. గత సంవత్సరం వరకు కళాశాలను అనుసరించి కొందరు ఆచార్యులు రూ. లక్ష నుంచి రూ. 2 లక్షలు తీసుకునేవారనే ఆరోపణలు ఉన్నాయి.రూ. 4 లక్షల వరకు డిమాండ్ : కాగా ఈ ఏడాది జేఎన్?టీయూలో కీలక పదవిలో ఉన్న ఆచార్యుడు ఏకంగా రూ.4 లక్షలు డిమాండ్? చేస్తున్నట్లు తెలిసింది. అయితే విచిత్రంగా ఆయన బృందానికి కీలకమైన, పెద్ద ఇంజినీరింగ్? కాలేజీలను తనిఖీ చేసేందుకు అప్పగిస్తుండటం గమనార్హం. డీమ్డ్? వర్సిటీగా మారాలని యోచిస్తున్న కీసర వైపు ఉన్న ఓ కళాశాల నుంచి, నాగోలు సమీప ప్రాంతంలోని మరో కళాశాల నుంచి రూ. 4 లక్షల చొప్పున ముడుపులు అందుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ బృందంలో తనిఖీలు నిర్వహించే సమయంలో ఆయనతో పాటు మరొకరు ఉంటారు. ఇతర బృందాల్లోని మరికొందరు ఇచ్చిన మేరకు తీసుకుంటున్నారని, కొందరు మాత్రం డిమాండ్?? చేస్తున్నారని ప్రచారం సాగుతోంది. అలా అని అంతా ఒకేలా ఉంటారని అనుకుంటే పొరపాటే. ఇదే తరహాలో తనిఖీలు నిర్వహిస్తున్న వారిలో ముడుపులేమీ తీసుకుండా నిస్వార్థంగా, నిజాయితీగా పనిచేస్తున్న పలువురు ఆచార్యులు కూడా ఉన్నారు.

**వారు అడిగినంత ఇవ్వాల్సిందే**
గతంలో కళాశాలలో తనిఖీలు నిర్వహించే బృందంలోని ఒక్కో సభ్యుడికి రూ. 50 వేల నుంచి రూ. లక్ష ఇచ్చేవాళ్లమని ఓ కళాశాల యజమాని పేర్కొన్నారు. ఈసారి చెరో వ్యక్తికి రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.

**300 మంది అధ్యాపకుల తొలగింపు**
తనిఖీలు పూర్తయిన కళాశాలల యాజమాన్యాలు మరోవైపు అధ్యాపకులను తొలగిస్తున్నాయి. ఇదే తరహాలో హైదరాబాద్? నగరంలోని ఓ ప్రముఖ గ్రూపు సంస్థ సుమారు 300 మంది అధ్యాపకులను తొలగించింది. దీనిపై కొందరు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్? ఆచార్య బాలకిష్టారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆయన ఈ సమస్యను జేఎన్?టీయూహెచ్? అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విచారణ జరిపిన తర్వాత అది వాస్తవమని తేలితే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## జాగృతి కళాశాల విద్యార్థులను సన్మానించిన మంత్రి జుపల్లి కృష్ణారావు

**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :**







రాష్ట్ర స్థాయి 2వ ర్యాంకు ఉమ్మడిజిల్లా 1వ ర్యాంకును సాధించిన జాగృతివిద్యార్థులను ఘనంగా సన్మానించిన ఎక్సైజ్, పర్యాటక - సాంస్కృతిక శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు ఐపిఈ 2026 ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పట్టణంలోని జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో × బైపిసి లో ఉజ్మా హజారా 438 /440 మార్కులతో 2వ ర్యాంకును, అదే విధంగా ×× బైపిసి లో హెచ్. అనుష్క 994/1000 మార్కులతో ఉమ్మడిజిల్లా మొదటి ర్యాంకును సాధించి మరొకసారి వనపర్తిలో ప్రతిభ చాటారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎక్సైజ్, పర్యాటక - సాంస్కృతిక శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు అదివారం జాగృతి కళాశాలకు వచ్చి స్టేట్ ర్యాంకర్లను ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి మార్కులతో, స్టేట్ ర్యాంకులను, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఫస్ట్ ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నందుకు జాగృతి కళాశాల విద్యార్థులను అభినందించారు.
జేఈఈ మెయిన్ -2026 సెక్షన్-× ఫలితాలలో సిహెచ్.అర్జున్ 91.69 పర్సంటైల్ తో 5 అగ్రగామిగా నిలవడం జరిగింది అని కొనియాడారు. జిల్లాలో ఇంటర్ విద్యలో ఐపిఈ మార్కులతో పాటు జేఈఈ నీట్ , ఎంసెట్ లలో కూడా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా జాగృతి కళాశాల నిలవడం ఎంతో సంతోషంగా ఉంది అని జాగృతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్ ని యజమాన్య సభ్యులు భాస్కర్ , శ్యామ్ కుమార్ సత్యనారాయణ ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవడానికి స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని, క్రమశిక్షణతో కష్టపడి కాకుండా ఇష్టపడి చదవడం చాలా ముఖ్యం. సాంకేతికతను (మొబైల్స్) పరిమితంగా వాడుతూ, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి తల్లిదండ్రులకు, కళాశాలకు గుర్తింపు తీసుకురావాలి. శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని నిరంతరం అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగవచ్చు. స్పష్టమైన, సాధించగల లక్ష్యాలను ముందుగానే ఎంచుకోవాలి. ఇష్టపడి చదవడం ద్వారా మాత్రమే ఉన్నత స్థానాల్లో స్థిరపడగలరు. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై ఏకాగ్రత పెట్టాలి. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకోవాలి. నిరంతరం నేర్చుకునే తత్వం కలిగి ఉండాలి. చదువుతో పాటు ఆరోగ్య నియమాలు పాటిస్తూ, క్రమశిక్షణతో ఉండాలి అని విద్యార్థులకు సూచించారు . అనంతరం కళాశాల రికార్డులను పరిశీలించి యాజమాన్యాన్ని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ రహీం పాషా, పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, తదితర నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ సత్తెమ్మ మృతి

• నివాళులర్పించి పాడె మోసిన కేటీఆర్

**టీ మీడియా ,ఏప్రిల్ 19, వేములవాడ:**
నియోజకవర్గం అగ్రహారానికి చెందిన ప్రముఖ ఉద్యమకారిణి తెలంగాణ సత్తెమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించడమే కాకుండా, స్వయంగా పాడె మోసి ఆయన గౌరవాన్ని చాటుకున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సత్తెమ్మ అత్యంత చురుకైన పాత్ర పోషించారని, ఉద్యమ సమయంలో ప్రతిరోజూ పాల్గొంటూ, జై



తెలంగాణ నినాదమే ఊపిరిగా జీవించిన ధీరవనిత ఆమె అని కేటీఆర్ స్మరించుకున్నారు.స్వరాష్ట్ర సాధన కోసం సత్తెమ్మ చేసిన పోరాటం, ఆమె అంకితభావం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కేటీఆర్ కొనియాడారు. ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహ రావు, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ, రాష్ట్ర నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని సత్తెమ్మకు కన్నీటి వీడ్కోలు పలికారు.

## పలుస శంకర్ గౌడ్‌కు దక్షిణ భారతదేశ స్ఫూర్తి అవార్డు

**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :**
శారద ఎడ్యుకేషనల్ సొసైటీ. హైదరాబాద్ వారు వనపర్తి చెందిన పదవీ విరమణ పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సాహిత్య కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్‌గౌడ్‌కు దక్షిణ భారతదేశ స్ఫూర్తి అవార్డు తో అదివారం బిర్లా ప్లానెటోరియం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో అందించారు. శంకర్ గౌడ్ 36ఏళ్లలో ఎక్కడ పనిచేసిన పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగింది. అక్షర దీక్ష ,నైతిక విలువలు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, పుస్తక ప్రచారం యాత్ర,సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం అనేక కార్యక్రమాల ద్వారా విద్యా అభివృద్ధి కోసం కృషి చేశారు. సాహిత్య కళా వేదిక ద్వార సాహిత్య కార్యక్రమాలు, యువ రచయితలకు, కళాకారులకు ప్రోత్సాహం అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, ఎటికాల పురుషోత్తం వైస్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య , సినీ కళాకారులు, పృథివ్ రాజ్, శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పట్నం కమల మనోహర్, పదవీ




## దైవదర్శనంనకు వెళ్తూ అనంతలోకాలకు

**టీ మీడియా , ఏప్రిల్19, పెబ్బేరు :**
పెబ్బేరు మండలంలోని కంచిరాపల్లి గ్రామానికి చెందిన కేశవ రెడ్డి కుమారుడు కోడలు మనవడు ముగ్గురు యాదగిరిగుట్ట దైవ దర్శనం నకు తమ సొంత కారులో తెల్ల వారు జామున బయలు దేరారు మహబూబునగర్ జిల్లా అడ్డాకుల మండలం స్నేహ చికెన్ కంపెనీ సమీపంలో ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిపై ఆగివున్న లారీనీ ఢీకొట్టిన కారు ఈ ప్రమాదంలో కేశవ రెడ్డి కోడలు మనవడు అక్కడికిక్కడే మృతి చెందారు కొడుకుకు తీవ్ర గాయాలు వెంటనే చికిత్స కొరకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి కి తరలించారు కోడలు మనవడు మృతి కొడుకు ఆసుపత్రిలో తీవ్ర శోక సంద్రంలో కుటుంబ సభ్యులు మనసును కలచివేసే ఘటన గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు.

## ఉపాధ్యాయ జీవితం ఎంతో ఆదర్శమైనది

• డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :**
సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం గోపాల్ పేట్ మండలం మున్ననూర్ గ్రామంలో ప్రధానో పాధ్యాయులుగా శ్రీనివాస్ రావు పనిచేస్తూ పదవి విరమణ సన్మాన కార్యక్రమం వనపర్తి పట్టణం ఆర్ జి గార్డెన్ లో జరిగిన కార్యక్రమానికి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై శ్రీనివాస్ రావు ని శాలువతో సన్మానించారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని, సహ ఉపాధ్యాయులతో స్నేహంగా ఉంటూ అందరి మన్ననలు శ్రీనివాస్ రావు పొందారని అన్నారు.అంకితభావంతో పనిచేసిన శ్రీనివాస్ రావుని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమే అని పదవీ విరమణ అనంతరం శ్రీనివాసరావు శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి పట్టణ 28వ వార్డ్ కౌన్సిలర్ కోట్ల శిరీష కూతురు సాయి శ్రీజ పుట్టు చీర , కొడుకు శివప్రసాద్ పుట్టుపంచ కార్యక్రమానికి హాజరై సాయి శ్రీజ, శివప్రసాద్ ను అక్షింతలు వేసి దీవించారు.అదే విధంగా వనపర్తి పట్టణం పిఎస్ సింధుజ యజమాన్యం శశివర్ధన్ రెడ్డి కొడుకు మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు.

## పెబ్బేరులో నూతన ఎస్ఐ పదవి బాధ్యతలు

**టీ మీడియా , ఏప్రిల్19, పెబ్బేరు :**
పెబ్బేరు పట్టణంలో నూతన ఎస్ ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ గౌడ్ లింగాలలో విధులు నిర్వహించారు బదిలీపై ఇక్కడికి వచ్చారు ఇంతకు ముందు ఇక్కడ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న యుగంధర్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ పి ఆఫీసుకు బదిలీ పై వెళ్లారు ఇక్కడికి వచ్చిన నూతన ఎస్ ఐ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎవరికి ఏం అవసరం వచ్చినా న్యాయం కోసం నేరుగా నన్ను కలవొచ్చని అన్నారు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కటిన చర్యలు తీసుకుంటామని అన్నారు.




## ఉత్తమ ర్యాంకులు సాధించడం స్కాలర్స్ కళాశాల సొంతం

• డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :**
ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వనపర్తి పట్టణంలో గల స్కాలర్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి విద్యార్థులకు శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా చిన్నా రెడ్డి మాట్లాడుతూ స్కాలర్స్ కళాశాలకు ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 1991 ఇప్పించానని అన్నారు. కళాశాల యజమాన్యం డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి తమ తమ సబ్జెక్టుల నైపుణ్యాలతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మీరే భవిష్యత్ భారత నిర్మాతలు కాబట్టి లక్ష్యాలను ఉన్నతంగా పెట్టుకొని ఉన్నతంగా ఎదిగి పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలని కోరారు. ఉన్నతంగా ఎదిగిన మీరు కష్టపడి చదివించిన మీ తల్లిదండ్రులను మరవకుండా , మీకు ఉన్నత విద్యను బోధించిన ఉపాధ్యాయులను మరువకూడదు అని అన్నారు.నీట్, ఐఐటీ, జేఈఈ, ఎన్ఐటీ, ఫలితాలలో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించి స్కాలర్స్ కళాశాలకువనపర్తి జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ద్వితీయ సంవత్సరం బైపిసి మహాలక్ష్మి 993, ప్రథమ సంవత్సరం బైపిసి పల్లవి 437, నిమ్ర అఫ్సన్ 437, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నర్మద 992 ప్రథమ సంవత్సరం ఎంపీసీ బన్నీ 463 మార్కులు సాధించిన విద్యార్థులను చిన్నారెడ్డి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, సీనియర్ నాయకులు నందిమల్ల రామ్, మణిగిల్ల బాల్ రాజు, సిరివాటి సురేష్, యుగంధర్ రెడ్డి, రామ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ఆపదలో అండగా సూర్యోదయ సామాజిక సేవా సంఘం

• నిరుపేద కుటుంబాలకు భారీ ఆర్థిక సహాయం

**టీ మీడియా ,ఏప్రిల్ 19, కొణిజర్ల :**
గుబ్బగుర్తి గ్రామంలో సేవాభావం మరోసారి ప్రతిఫలించింది. సమాజంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్న సూర్యోదయ సామాజిక సేవా సంఘం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి అభినందనలు అందుకుంది.సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో మొత్తం మూడు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన అత్యంత నిరుపేద దంపతులు బలమాల రమేష్ -- ఉషారాణి కుటుంబానికి జీవనోపాధి కోసం రూ.20,000 నగదు అందించారు.ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన షేక్ సలీం కుటుంబాన్ని పరామర్శించిన సంఘం సభ్యులు, వారి దుస్థితిని గమనించి తక్షణ సాయంగా రూ.25,000 అందించి ధైర్యం నింపారు. అలాగే అనారోగ్యంతో మరణించిన పామర్తి రామలక్ష్మి కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు.సంఘం అధ్యక్షుడు కొండెబోయిన వెంకట నరసయ్య మాట్లాడుతూ, "కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన సేవ. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాము" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దంతాల ప్రశాంతి -- నరసింహారావు మాట్లాడుతూ, ప్రభుత్వ సహాయంతో పాటు సేవా సంఘాలు ముందుకు వచ్చి పేదలను ఆదుకోవడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోళ్ళ యుగేందర్, మాజీ సర్పంచ్ నల్లపు ప్రసాద్, బాబులాల్, వార్డు సభ్యులు, సంఘం ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు అందించిన ఈ సాయం పట్ల గ్రామస్థులు సంఘ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




## ఐపీఎల్ సీజన్ అని.. ఇంట్లోనే దర్జాగా డెన్ పెట్టారు

• ఆరుగురు వ్యక్తుల అరెస్టు



**టీ మీడియా ,ఏప్రిల్ 19, ఏలూరు:**
క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకీలను ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈనెల 17న జంగారెడ్డిగూడెం రాజుల కాలనీలో ఓ ఇంట్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారంతో పోలీసులు రైడ్ చేశారు. అక్కడ ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా ఇందుకు సంబంధించిన ప్రధాన నిందితులు హైదరాబాద్ కెపిహెచ్‌బీ కాలనీలో ఉన్నారని తెలుసుకుని వెంటనే ఒక టీం గా ఏర్పడి అక్కడికి వెళ్లి ఐదుగురిని అరెస్టు చేశారు.వీరందరూ క్రికెట్ మెయిన్ బుకి, సబ్ బుకీలుగా వ్యవహరిస్తూ క్రికెట్ బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తూ సిండికేట్ గా మారి పంటర్స్ (పందెం వేసే వారు) ను ఆకర్షిస్తున్నారని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి రు. 2.30 లక్షల నగదు, రెండు లాప్టాప్ లు, ఒక ఐపాడ్, వైఫై సిస్టం, వివిధ బ్యాంకు ఎకౌంటులకు చెందిన సుమారు నాలుగు లక్షల రూపాయలు నగదు, 12 మొబైల్ ఫోన్లు, బెట్టింగ్ కు ఉపయోగించే సిమ్ బాక్స్ స్వాధీనం చేసుకున్నట్లు జంగారెడ్డిగూడెం ఏఎస్పి సుస్మిత తెలిపారు



## మొక్కజొన్న కోనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

### వెంకటాపురం గ్రామంలో మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాయల

**టీ మీడియా, ఏప్రిల్ 19, ముదిగొండ**
ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మార్క్ ఫెడ్ సౌజన్యంతో, పిఎసిఎస్ అధ్వర్యంలో మొక్కజొన్నను కోనుగోలు చేస్తోందన్నారు. మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 నిర్ణయించిందన్నారు. రైతులంతా కోనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న పంట కోసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు..ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని అన్నారు. కోనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, వెంకటాపురం గ్రామ సర్పంచ్ కందుల బాలచందర్, కందిమళ్ళ వీరబాబు, పసుపులేటి దేవేందర్, మహిళా అధ్యక్షురాలు గుడిపూడి ఝాన్సీ, బుచ్చి రామయ్య, కందుల రంగారావు, కందుల భాష్కర్‌రావు, గంట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## నిషేధిత జాబితాలో 1.95 కోట్ల ఎకరాలు

• అవస్థలు పడుతున్న అన్నదాతలు

**టీ మీడియా ,ఏప్రిల్ 19, అమరావతి బ్యూరో:**
ఏపీలో నిషేధిత జాబితాలో 59 శాతం భూమి ఉందని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. అంటే దాదాపు 1.95 కోట్ల ఎకరాలు 22ఎ లో ఉన్నాయి. వాటిలో దేవాదాయ, వక్ఫ్ భూములతో పాటు పట్టా భూములు సైతం ఉన్నాయి. శాఖల మధ్య భూముల లెక్కల్లో తేడాలు, ఎంట్రీలో లోపాలు, సమన్వయలోపంతో నిషేధిత జాబితాలో చేరిన పట్టాదారులకి ఇబ్బందులు తప్పట్లేదు.

**అన్నదాతల అవస్థలు** 22ఎ నిషేధిత జాబితాలోని భూముల విస్తీర్ణం 1.95 కోట్ల ఎకరాలుగా రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ లెక్క తేల్చింది. కానీ రెవెన్యూ శాఖ వెబ్‌లాండ్ గణాంకాలు చూస్తే రాష్ట్రంలో మొత్తం భూముల విస్తీర్ణమే 3.3 కోట్ల ఎకరాలుగా ఉంది. అంటే మొత్తం భూముల్లో 59 శాతం నిషేధిత జాబితాలోనే ఉన్నట్లుగా అర్థమవుతోంది. నిషేధిత భూములకు సంబంధించి రెవెన్యూ, దేవాదాయ, వక్ఫ్ శాఖల వద్ద ఉన్న జాబితాలకు, రిజిస్ట్రేషన్ శాఖ వద్ద ఉన్న జాబితాకు భారీ వ్యత్యాసం ఉంది. దీనికి తోడు డబుల్ ఎంట్రీలు సైతం అధికంగా ఉన్నాయి. ఇక ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్, న్యాయ వివాదాల్లో ఉన్న వాటితో పాటు రైతుల పట్టా భూములనూ చేర్చేశారు. దీన్ని నుంచి బయటపడలేక పిల్లల చదువులు, పెళ్లిళ్లు, అప్పులు, ఇతర అవసరాలకు భూములు అమ్ముకోలేక అన్నదాతలు కొన్నేళ్లుగా తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఒకటికి పదిసార్లు అర్జీలిస్తున్నా పరిష్కారం కావడం లేదు. రెవెన్యూ, దేవాదాయ, వక్ఫ్ శాఖల మధ్య సమన్వయలోపమే దీనికి ప్రధాన కారణం. ఎవరి లెక్కలు వారు వేస్తున్నారు. రెవెన్యూ ప్రక్షాళనలో భాగంగా 22ఎ జాబితాలో సంస్కరణలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 22ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూముల్ని విడుదల చేసేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం మిగిలిన వాటికి కూడా విముక్తి కల్పించే దిశగా మార్గదర్శకాలు రూపొందించింది. వెబ్‌లాండ్ 1.0 గ్రామాలకు సంబంధించి 22ఎ డేటాబేస్‌లో ఉన్న అన్ని పునరావృత నమోదుల్ని తొలగించాలని రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖను ఆదేశించింది. రీసర్వే పూర్తికాని గ్రామాల్లో పాత ఐజీఆర్ఎస్‌లో నమోదైనవే కొనసాగుతాయని పేర్కొంది.



**విచారణ చేసి ఆపై ఉత్తర్వులు** రైతులకు చెందిన 14 లక్షల ఎకరాల పట్టా భూముల్ని నిషేధిత జాబితాలో చేర్చినట్లు రెవెన్యూ శాఖ గుర్తించింది. వాస్తవానికి పట్టా భూములేవీ 22ఎ జాబితాలో ఉండకూడదు. అయినా రీసర్వే సమయంలో, వెబ్‌లాండ్ నవీకరణ సమయంలో పెద్దఎత్తున చేర్చారు. పట్టాభూముల్ని నిషేధిత జాబితా నుంచి తొలగించాల్సిన బాధ్యతను కలెక్టర్లకు అప్పగించింది. జులై 31వ తేదీలోగా మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. పట్టా భూమిని 22ఎ జాబితాలో చేర్చాలంటే ఈకేవైసీ నోటీసు ఇచ్చాక విచారణ చేసి ఉత్తర్వులు ఇవ్వాలి. అప్పీలు గడువు 90 రోజులు ముగిశాకే నిషేధిత జాబితాలో చేర్చాలని స్పష్టం చేసింది.వెబ్‌లాండ్ సమాచారం ప్రకారం రాష్ట్రంలో దేవాదాయ భూములు 97,000 ఎకరాలే ఉన్నాయి. కానీ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ వద్ద ఉన్న నిషేధిత భూముల జాబితాలో 7.9 లక్షల ఎకరాలుగా ఉంది. అంటే వాస్తవ విస్తీర్ణానికి ఏడు రెట్లు అధికం. దేవాదాయశాఖ మాత్రం 4.67 లక్షల ఎకరాలుగా చెబుతోంది. ఒక సర్వే నంబరులోని సబ్‌డివిజన్‌లో దేవాదాయ శాఖకు ఎకరం భూమి ఉంటే ఆ సబ్ డివిజన్ వరకే 22ఎ నిషేధిత జాబితాలో చేర్చాలి. కానీ అధికారులు ఆ సర్వే నంబరు మొత్తాన్ని అందులోని పదెకరాలనూ చేర్చేశారు. దీంతో పట్టాదారులు ఇబ్బందులు పడుతున్నారు. వెబ్‌లాండ్ సమాచారం ప్రకారం వక్ఫ్ భూముల విస్తీర్ణం 11,672 ఎకరాలు. కానీ రిజిస్ట్రేషన్ శాఖ లెక్కల ప్రకారం 86,855 ఎకరాలుగా ఉంది. అంటే ఏడు రెట్లు అధికం. వక్ఫ్ శాఖ తమ భూముల విస్తీర్ణం మొత్తం 81,000 ఎకరాలుగా పేర్కొంటోంది.

**కేంద్రీకృత డేటాబేస్ ఏర్పాటు** 22ఎ నిషేధిత జాబితాకు సంబంధించి కేంద్రీకృత డేటాబేస్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా నిషేధిత ఆస్తుల డేటాబేస్‌ను రిజిస్ట్రేషన్ శాఖ-ఐజీఆర్?ఎస్? నిర్వహిస్తుంది. వెబ్‌లాండ్ 2.0 వివరాలను ప్రామాణికంగా పరిగణించాలని సురక్షితమైన ఏపీఐ ద్వారా దీనికి వివరాలను అందిస్తారని తెలియజేసింది. ఏ స్థాయి అధికారి కూడా వివరాలను నేరుగా నమోదు చేయకూడదని స్పష్టం చేసింది.

# హైదరాబాద్‌లో వడగండ్ల వాన

- వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

**టీ మీడియా ,ఏప్రిల్ 19, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లపడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురుస్తోంది. కుత్బుల్లాపూర్ పరిసరాల్లో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది. వివిధ ప్రాంతాల్లో వడగండ్ల వాన : సికింద్రాబాద్ బోయిన్ పల్లి పరిసర ప్రాంతాలలో వడగళ్ల వర్షం కురిసింది. బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, పారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్లోని వివిధ ప్రాంతాల్లో వడగండ్ల వాన కురుస్తోంది.
వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ
కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో వడగళ్ల వాన పడుతోంది. కూకట్‌పల్లి, మూసాపేట్, జేఎన్‌టీయూ , నిజాంపేట్, కేపీహెచ్‌బీకాలనీ, ప్రగతి నగర్ బాచుపల్లి తదితర ప్రాంతాల్లో సాయంత్రం అకస్మాత్తుగా వడగళ్ల వాన కురిసింది. వేడి వాతావరణం కొనసాగుతున్న సమయంలో ఒక్కసారిగా గాలివానతో పాటు వడగళ్ల వర్షం పడటంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ వర్షం కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉరుములు, గాలులతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు సంభవిస్తున్నాయని, వచ్చే కొన్ని గంటలు కూడా ఇలాంటి పరిస్థితులు కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



**నేలకొరిగిన భారీ వృక్షం**
చింతల్, పద్మనగర్?లో గాలి వాన ధాటికి వేర్లతో సహా భారీ వృక్షం కూలింది. చెట్టు ధాటికి రెండు కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పలు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. దీంతో రహదారులపైకి వాన నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఔటర్ రింగ్ రోడ్ పరిసరాల్లోనూ భారీవర్షమే పడింది. కొన్నాళ్లుగా భానుడి భగభగలతో అల్లాడిపోతున్న నగరవాసులకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది. ఉక్కపోతతో నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాతావరణం చల్లబడి ఏకధాటిగా వర్షం కురవడంతో ప్రజలు స్వాంతన పొందారు.

# హైదరాబాద్ టు విజయవాడ..

- అక్కడి నుంచి భీమవరం

**టీ మీడియా ,ఏప్రిల్ 19, హైదరాబాద్ బ్యూరో :**
పోలీసుల కళ్లు గప్పి, చేతి సంకెళ్లతోనే ఆసుపత్రి నుంచి పరారైన ఓ అండర్ ట్రయల్ ఖైదీ ఉదంతం హైదరాబాద్‌లో తీవ్ర కలకలం సృష్టించింది. హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో.. పక్కా ప్లాన్‌తో తప్పించుకున్న నిందితురాలిని కమిషనర్ టాస్క్‌ఫోర్స్, చార్మినార్ జోన్ పోలీసులు అత్యంత చాకచక్యంగా పట్టుకున్నారు. రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితురాలైన ఘంటసాల త్రివేణి (26) ప్రస్తుతం చంచల్‌గూడ మహిళా జైలులో రిమాండ్ ఖైదీగా ఉంది. ఈ నెల 13న వైద్య పరీక్షల నిమిత్తం ఎస్కార్ట్ పోలీసులు ఆమెను పెట్లబుర్జ్‌లోని మోడరన్ మెటర్నిటీ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. ఆసుపత్రిలో రద్దీని ఆసరాగా చేసుకున్న త్రివేణి, ఉదయం 11 గంటల సమయంలో పోలీసుల పహారా నుంచి తప్పించుకుంది. చేతికి సంకెళ్లు ఉన్నప్పటికీ ఆమె అక్కడి నుంచి మాయం అవ్వడంతో పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.



**సినిమాను తలపించేలా ఖైదీ ఎత్తుగడలు**
ఆసుపత్రి నుంచి పారిపోయిన త్రివేణి నేరుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. అక్కడ శాతవాహన ఎక్స్‌ప్రెస్ ఎక్కి.. తోటి ప్రయాణికుడి ఫోన్ ద్వారా తన బంధువులకు కాల్ చేసింది. తనకు బెయిల్ వచ్చిందని నమ్మబలికి, విజయవాడ స్టేషన్‌కు వచ్చి తనను తీసుకెళ్లాలని కోరింది. బంధువు ఆమెను తీసుకెళ్లి స్వస్థలం భీమవరం చేర్చాడు. అయితే పోలీసులు తమను పట్టుకుంటారనే భయంతో ఏప్రిల్ 15న మళ్లీ హైదరాబాద్ చేరుకున్న త్రివేణి, దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో తలదాచుకుంది. అనంతరం అక్కడి నుంచి గచ్చిబౌలిలోని ఒక కాఫీ డేకి చేరుకుంది.

**టెక్నికల్ టీమ్ ఆపరేషన్.. గచ్చిబౌలిలో అరెస్ట్**
ఖైదీ పరారీపై హుస్సేనీ ఆలం పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్ల సీసీటీవీ ఫుటేజీలను జల్లెడ పట్టారు. టెక్నికల్ టీమ్, టాస్క్‌ఫోర్స్ బృందాలు ఫోన్ కాల్స్ ఆధారంగా ఆమె కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాయి. త్రివేణి గచ్చిబౌలిలో ఉన్నట్లు పక్కా సమాచారం అందడంతో అదనపు డీసీపీ శ్రీనివాస రావు పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్, హుస్సేనీ ఆలం పోలీసులు ఆమెను చుట్టుముట్టి అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి ఒక ఫోన్, పారిపోయేటప్పుడు తీసుకెళ్లిన చేతి సంకెళ్లను స్వాధీనం చేసుకున్నారు.
**పోలీసులకు అభినందనల వర్షం :** కేవలం రెండు రోజుల్లోనే నిందితురాలి ఎత్తుగడలను తిప్పికొట్టి, ఆమెను తిరిగి జైలుకు పంపిన పోలీసు బృందంపై ప్రశంసలు కురుస్తున్నాయి. చార్మినార్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సాయిదాబాబు, ఎస్ఐలు రామారావు, స్వామి, మహేష్, కానిస్టేబుల్స్ ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం నిందితురాలిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి, తిరిగి చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు.



## వేగం కన్నా ప్రాణం చాలా విలువైంది

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**టీ మీడియా ,ఏప్రిల్ 19, హైదరాబాద్ బ్యూరో :**
వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలి. పరిపాలనలో వేగం, పారదర్శకత, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక పేరుతో తెలంగాణ ప్రజాప్రభుత్వం అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ 99 రోజుల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా వారం రోజుల పాటు రోడ్డు భద్రతకు సంబంధించి వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం అరైవ్ అలైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నదన్నారు. ఆదివారం ములుగు జిల్లా మేడారం జంగాలపల్లిలో తెలంగాణ పోలీస్ విభాగం వారు నిర్వహించిన రోడ్డు భద్రతా ఉత్సవాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎమ్మెల్యే ఆదినారాయణ, జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ , గ్రంథాలయ చైర్మన్ , జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... వేగం కన్నా ప్రాణం చాలా విలువైందని, వాహనదారులు చేసే పొరపాటుల వల్ల తమ ప్రాణాలను కోల్పోతున్నారని, అంతేకాదు కొందరి నిర్లక్ష్యంతో ఎదుటి వారికి కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. అలా రాష్ట్రంలో రోజుకు 20, సంవత్సరానికి 7500 మంది ప్రాణాలు సగటున కోల్పోతున్నారని ఆయన వాపోయ్యారు. అదేవిధంగా దేశంలో సుమారు 1 లక్ష 50 వేల మంది ప్రమాదాల్లో మరణిస్తున్నారని, ఇంకా వీరితో పాటు ఎందరో ప్రమాదాల్లో గాయపడి అనేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఒక ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం చెల్లాచెదురవుతుందని, అలాంటి సంఘటనలు మనకు అనేకం కనిపిస్తాయి. జీవితంలో ఏది సాధించాలన్నా ముందు మనం బతికి ఉండాలి. మద్యం తాగి వాహనం నడపడం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం చాలా ప్రమాదకరమన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ నియమాలను సక్రమంగా పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలి.


## పుట్టు చీర పుట్టు పంచె కార్యక్రమం

**టీ మీడియా , ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :**
వనపర్తి 28వ వార్డు కౌన్సిలర్ కోట్ల శిరీష రవి కూతురు సాయి శ్రీజ కు పుట్టు చీర కుమారుడు శివప్రసాద్ కు పుట్టు పంచె కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ 21 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ద్యారపోగు వెంకటేష్ పాల్గొని చిరంజీవులను అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.



## కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి టీకా కార్యక్రమం

**టీ మీడియా,ఏప్రిల్19,సింగరేణి(కారేపల్లి):**
కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం హెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ మేదరి టోనీ తెలిపారు. గర్భాశయ, జననేంద్రియ, ఇతర క్యాన్సర్లకు కారణమయ్యే వైరస్ నుండి రక్షణ కల్పించేందుకు ఈ టీకా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ టీకా 14 సంవత్సరాలు పూర్తై 15వ సంవత్సరంలో ఉన్న బాలికలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాబట్టి అర్హత గల బాలికలు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఆసుపత్రికి తీసుకువచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.






## ఆన్‌లైన్ అశ్లీల కాల్స్, చాటింగ్ రాకెట్

- 'స్ట్రిప్ టాక్" పేరుతో పోర్టల్


**టీ మీడియా,ఏప్రిల్19, తెనాలి:**
అశ్లీల కాల్స్, చాటింగ్ కలకలం తెనాలిలో బయటపడింది. ఆన్‌లైన్‌లో ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసి.. మహిళలతో అశ్లీల చాటింగ్, వీడియో కాల్స్ నిర్వహిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇద్దరు మహిళలను గుర్తించిన పోలీసులు.. అసలు సూత్రధారి ఒక యువకుడని తేల్చారు. తెనాలి చెంచుపేట, పాండురంగపురం ప్రాంతాల్లో నివసించే మధ్య వయస్కులైన మహిళలు ఈ ఆన్‌లైన్ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు పోలీసులు గుర్తించారు. "స్ట్రిప్ టాక్" పేరుతో నడుస్తున్న ఈ పోర్టల్‌కు ఎక్కడి నుంచైనా కనెక్ట్ అయ్యే వీలుండేది. నిర్దేశిత మొత్తాన్ని చెల్లించిన వారికి అశ్లీల కాల్స్, చాటింగ్ సేవలు అందిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ వ్యవహారం పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుండటంతో.. మహిళలు స్వయంగా నిర్వహించే అవకాశం లేదని భావించిన పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. విచారణలో మహిళల్లో ఒకరి కుమారుడు సాయి ఈ మొత్తం వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు బయటపడింది. మరికొంతమంది మహిళలను డబ్బులు ఇచ్చి ఈ కార్యకలాపాల్లోకి దింపినట్లు కూడా పోలీసులు గుర్తించారు. దాదాపు వందమంది వరకు మహిళలు ఈ నెట్‌వర్క్‌లో ఉండొచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. ఇటీవల ఆ మహిళల ఇంటికి తరచుగా కొత్త వ్యక్తులు రాకపోకలు సాగించడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో తెనాలి త్రీ టౌన్ సీఐ సాంబశివరావు కేసును స్వయంగా పర్యవేక్షించారు. ముందుగా ఆన్‌లైన్ పోర్టల్‌పై దృష్టి సారించిన పోలీసులు... అందులో కనిపించిన మహిళలను గుర్తించి విచారించారు. విచారణలో అసలు సూత్రధారి సాయి అని నిర్ధారించగా... ప్రస్తుతం అతను పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతని బ్యాంక్ ఖాతాలు, ఫోన్ నంబర్లు, ఆన్‌లైన్ వివరాలను సేకరించి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో మహిళలను బాధితులుగా పరిగణిస్తూ.. పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. ఇటువంటి తరహా ఆన్‌లైన్ అశ్లీల కాల్స్ రాకెట్ బయటపడటం రాష్ట్రంలో అరుదైన ఘటనగా భావిస్తున్నారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుని పూర్తి వివరాలు వెలుగులోకి తీసుకువస్తామని పోలీసులు తెలిపారు.



# చంద్రబాబు 76వ పుట్టినరోజు

## అన్న క్యాంటీన్లకు నారా భువనేశ్వరి రూ.76 లక్షల విరాళం

**టీ మీడియా ,ఏప్రిల్ 19, అమరావతి బ్యూరో :**
ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ పుట్టిన రోజు(ఏప్రిల్ 20) సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు అన్నం పెట్టే అమ్మను తలపిస్తున్నాయని భువనేశ్వరి అన్నారు. అన్న క్యాంటీన్ల సేవలు ఎంతో మన్నన పొందాయని, లక్షల మంది పేదల కడుపు నింపే మహోన్నత కార్యక్రమంగా కూటమి ప్రభుత్వం దీన్ని నిర్వహించడం గొప్ప విషయమని ఆమె అభిప్రాయ పడ్డారు. 5 రూపాయలకే పరిశుభ్ర వాతావరణంలో ప్రభుత్వం గౌరవంగా పేదలకు భోజనం అందిస్తోందని భువనేశ్వరి తెలిపారు. ఈ మేరకు సీఎం క్యాంప్ కార్యాలయంలో చెక్?ను అన్న క్యాంటీన్ సీఈవోకు అందించారు. ముఖ్యమంత్రి జన్మదినం అయిన ఏప్రిల్ 20న రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో పూర్తి ఉచితంగా భోజనం అందించాలని భువనేశ్వరి కోరారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా పేదలకు కడపు నింపే అన్న క్యాంటీన్లకు విరాళం ఇవ్వడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. అత్యంత పరిశుభ్రమైన వాతారణంలో అన్న క్యాంటీన్లలో పౌష్టికాహారం అందించడం గొప్ప విషయం అని వెల్లడించారు. రోజువారీ కూలీలు, పేదలు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ది పొందుతున్నారని ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు.



**అన్నం పెట్టడం కంటే సంతృప్తి ఏముంటుది?**
ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని నారా భువనేశ్వరి తెలిపారు. అన్న క్యాంటీన్లకు ఆర్థికంగా చేయూతనిచ్చి స్ఫూర్తి నింపేందుకు అంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే సంతృప్తి ఏముంటుదని వ్యాఖ్యానించారు. తాను పలు సందర్భాల్లో అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు కలిగిన సంతృప్తిని, ప్రజల స్పందనను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. తమ మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా 12 ఏళ్లుగా ప్రతీ ఏటా తిరుమలలో అన్న ప్రసాదానికి రూ.44 లక్షలు విరాళంగా ఇస్తున్న విషయాన్ని ఆమె ప్రస్థావించారు.

**మీ పుట్టిన రోజుకు మేమిచ్చే బహుమానం**
ముఖ్యమంత్రి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నారా భువనేశ్వరి, అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం ఈ ఏడాది మీ పుట్టిన రోజుకు మేమిచ్చే బహుమానం అంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తన పేరు మీద అన్న క్యాంటీన్లకు ఒక రోజు అన్నదానానికి రూ.76 లక్షల విరాళం ఇచ్చిన తన సతీమణి భువనేశ్వరిని ముఖ్యమంత్రి అభినందించారు. రాష్ట్రంలో అన్నదాన కార్యక్రమాన్ని ఒక గొప్ప కార్యక్రమంగా ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని సీఎం అన్నారు.

**స్ఫూర్తి దాయకమైన కార్యక్రమంగా మారి బ్రాండ్?**
తిరుమలలో భక్తుల సహకారంతో 4 దశాబ్దాలుగా అన్నదానం జరుగుతోందని చంద్రబాబు వెల్లడించారు. పేదలకు 5 రూపాయలకే కడుపునింపే అన్న క్యాంటీన్ సేవలను మరింత విస్తరించాలని తెలిపారు. నాణ్యతను పాటించడంతో పాటు పవిత్రంగా, గౌరవంగా, పరిశుభ్రంగా ఆహారం అందించే ఈ కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని కోరారు. పుట్టిన రోజు, పెళ్లి రోజు సహా తమకు నచ్చిన రోజు భోజనాలకు అయ్యే ఖర్చును విరాళంగా ఇచ్చేందుకు ప్రజలు ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇదొక స్ఫూర్తి దాయకమైన కార్యక్రమంగా మారి బ్రాండ్?ను సృష్టించాలన్నారు.

# ఇటలీలో కాల్పులు- ఇద్దరు భారతీయులు మృతి

- బెర్గామో ప్రావిన్స్‌లో ఘటన- పరారీలో నిందితుడు

**టీ మీడియా ,ఏప్రిల్ 19, ఢిల్లీ బ్యూరో :**
ఇటలీలో ఇద్దరు భారతీయులు దారుణ హత్యకు గురయ్యారు. వైశాఖి పండుగ సందర్భంగా జరిగిన సమావేశం అనంతరం బయటకు వస్తున్న ఇద్దరు భారతీయులపై గుర్తు తెలియని వ్యక్తి కాల్పులు జరిపాడు. అనంతరం కారులో అక్కడి నుంచి పారిపోయాడు. బెర్గామో ప్రావిన్స్‌లోని కోవోలో ఈ ఘటన జరిగినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి.

**అసలేం జరిగింది?**
స్థానిక మీడియా కథనాల ప్రకారం, ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న గురుద్వారా మాతా సాహిబ్ కౌర్ వద్ద వైశాఖి వేడుకల కోసం సమావేశం జరిగింది. సమావేశం అనంతరం బయటకు వస్తున్న సమయంలో ఈ కాల్పులు జరిగాయి. నిందితుడు బాధితుల వద్దకు వచ్చి మరి తుపాకీతో వారిపై కాల్పులు జరిపినట్లు సమాచారం. కాగా, విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతులు కోవో నివాసి అయిన రగీందర్ సింగ్(48), అగ్నాడెల్లోకు చెందిన గుర్మిత్ సింగ్(48)గా అధికారులు గుర్తించారు. అలాగే, గుర్మిత్ సింగ్?కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. కాగా, గుర్మిత్? మృతితో ఆయన కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



**ప్లాన్ ప్రకారమే జరిగిందా?**
అయితే, ఈ హత్య పథకం ప్రకారమే జరిగిఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా ఘటనా స్థలం నుంచి సుమారు పది షెల్ కేసింగ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అయితే, గురుద్వారాకు తరచుగా వచ్చే ఓ భారతీయుడు కాల్పులు జరిపాడని ప్రత్యక్ష సాక్షి విలేకరులకు చెప్పినట్లు తెలిసింది. అలాగే, కాల్పుల్లో మరో వ్యక్తికి కూడా గాయాలైనట్లు సమాచారం. ఈ ఘటన జరిగిన ప్రాంతంలో శనివారం వైశాఖి పండుగను ఘనంగా నిర్వహించేందుకు అధికారిక కార్యక్రమాలు కూడా ప్లాన్ చేసినట్లు సమాచారం.

**దర్యాప్తును వేగవంతం చేసిన అధికారులు**
మరోవైపు, అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఘటనాస్థలిలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. అనంతరం ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను సేకరించారు. అనంతరం బాధితుల మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం పావియాకు పంపించారు. కాగా, ఈ ఘటన ఇటలీలోని ప్రవాస సిక్కు సమాజంలో తీవ్ర ఆందోళనను సృష్టించింది. సిక్కు మతంలోని అత్యంత పవిత్రమైన పండుగల్లో ఒకటైన వైశాఖి వేడుకల సమయంలో ఇలా జరగడం మరింత ఆందోళన కలిగించింది. స్థానిక అధికారుల భాగస్వామ్యంతో ఈ వేడుకలను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం, ఇంతలోనే ఇలా జరగడం స్థానికంగా కలకలం రేపింది.

**సిక్కులు ఘనంగా జరుపుకునే పండగ**
ఇదిలా ఉండగా, వైశాఖి (బైశాఖి) అనేది ప్రతి సంవత్సరం ఏప్రిల్ 13 లేదా 14న జరుపుకునే ఒక ముఖ్యమైన వసంత కాల పంట పండుగ. అయితే, సిక్కులకు దీన్ని నూతన సంవత్సరంగా భావిస్తారు. 1699లో, పంజాబ్‌లోని ఆనంద్‌పూర్ సాహిబ్‌లో పదో సిక్కు గురువు, గురు గోవింద్ సింగ్ వైశాఖి రోజున 'ఖల్సా పంత్'ను స్థాపించారు. ఈ రోజున ఆయన 'పంచ్ ప్యారే' (ఐదుగురు ప్రియమైనవారు)ను బాప్తిస్మం (అమృత్ సంస్కార్) ద్వారా సిక్కుల్లో సమానత్వం, ధైర్యం, ధర్మ రక్షణ కోసం ప్రత్యేక గుర్తింపును ఇచ్చారు. అందుకే ఉత్తర భారతదేశంలో సిక్కులు దీనిని ఘనంగా జరుపుకుంటారు. అంతేకాదు, ఇది రబీ పంట చేతికి వచ్చే సమయమని రైతులు నమ్ముతారు. అందుకే ఈ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. గురుద్వార దర్శనం అంటే ప్రజలు ఉదయాన్నే గురుద్వారాలకు వెళ్లి ప్రార్థనలు చేస్తారు. నాగర్ కీర్తన వేడుక ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో ఊరేగింపులు, కీర్తనలు, గురు గ్రంథ్ సాహిబ్ పఠనం చేస్తారు. అలాగే, భాంగ్రా, గిద్దా నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలను జరుపుకుంటారు. కడ ప్రసాద్, ఇతర రుచికరమైన వంటకాలను ఆరగిస్తారు.



## మల్లెంపాటి లక్ష్మీబాయికి ఘన నివాళులు

**టీ మీడియా,ఏప్రిల్19,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాణిక్యరం గ్రామానికి చెందిన మల్లెంపాటి లక్ష్మీబాయి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసినదే. వారి దశదినకర్మల సమస్మరణ కార్యక్రమం ఆదివారం మాణిక్యరం గ్రామంలోని వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి సేవలను స్మరించుకుంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు, కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, పాలేరు నియోజకవర్గం బీజేపీ అధ్యక్షుడు నున్న రవి, రిటైర్డ్ ఏఎస్ఐ కామినేని సత్యనారాయణ, డాక్టర్ బిక్కసాని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు తుళ్లూరి వెంకటేశ్వర్లు (బాబు), మేకల వీరన్న, ఈదర చలపతిరావు, చాగంటి వెంకటేశ్వర్లు, కాపా చంద్రశేఖరరావు, అడపా పుల్లారావు, తుళ్లూరి పురుషోత్తం రావు, గడిపర్తి వీరభద్రరావు, నాగండ్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు ధారావత్ కిషన్, భూక్య సైదా, భూక్య రంగారావు పాల్గొని నివాళులర్పించారు. మృతురాలి కుమారుడు మల్లెంపాటి పుల్లారావు, అల్లుళ్లు సుబ్బారావు, వీరభద్రరావు, రవి తదితర కుటుంబ సభ్యులకు హాజరైన వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## 3 గంటల్లోగా ఫేక్ కంటెంట్ తొలగించాలి

పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పింది.

**సీ-విజిల్ : 3,10,393 ఫిర్యాదుల పరిష్కారం**
మార్చి 15 నుంచి ఇప్పటివరకు తమిళనాడు, కేరళ, బంగాల్, అసోం, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సీ–విజిల్ యాప్ ద్వారా వచ్చిన 3,10,393 ఫిర్యాదులను పరిష్కరించినట్లు ఈసీ తెలిపింది. వీటిలో దాదాపు 96.01 శాతం పరిష్కారాలను, ఫిర్యాదు అందిన 100 నిమిషాలలోపే సాధించామని పేర్కొంది. ప్రజలతో పాటు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సీ -విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తమకు సమాచారాన్ని అందించారని చెప్పింది.

**ఏఐ కంటెంట్‌పై లేబుల్‌ను పెట్టాల్సిందే!**
"రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రచార ప్రతినిధులు ఒకవేళ సోషల్ మీడియా వేదికల్లో ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను పోస్ట్ చేస్తే కచ్చితంగా దానికి ఏఐ జనరేటెడ్ లేదా సింథటిక్ కంటెంట్ లేదా డిజిటల్లీ ఎన్‌హ్యాన్స్‌డ్ లేదా ఏఐ ఆల్టర్డ్ కంటెంట్ అనే లేబుల్‌ను వినియోగించాలి. దీంతోపాటు ఆ పోస్ట్ చేస్తున్న సంస్థ వివరాలనూ బహిర్గతపర్చాలి. ఎన్నికల పారదర్శకత, ఓటర్ల విశ్వాసాన్ని పొందేందుకు ఇవన్నీ చేయాల్సిందే. అసోం, కేరళ, బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించేలా, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఉండే పోస్టులను ఐటీ చట్టం కింద నోటిఫై చేయబడిన ఐటీ నోడల్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వాటిపై చర్యలు తీసుకుంటున్నారు. అన్ని చోట్లా పోలింగ్ తేదీలకు ముందు 48 గంటల పాటు కచ్చితంగా నిశ్శబ్ద కాలాన్ని పాటించాలి. ఈ వ్యవధిలో ఏ రూపంలోనూ అభ్యర్థులు, పార్టీలు ఎన్నికల ప్రచారం చేయకూడదు. దీన్ని మీడియా వేదికలు, టీవీ ఛానళ్లు, రేడియోలు, పత్రికలు, సోషల్ మీడియా పాటించాల్సిందే" అని ఈసీ ఓ ప్రకటనలో తెలిపింది.

**మహిళా కోటాపై ప్రధాని ప్రసంగం కోడ్ ఉల్లంఘన**
లోక్‌సభలో వీగిపోయిన మహిళా రిజర్వేషన్ల బిల్లుపై దేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి సీపీఎం, సీపీఐ ఆదివారం లేఖ రాశాయి. తమిళనాడు, బంగాల్‌లలో అమల్లో ఉన్న ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించేలా ప్రధాని మోదీ వ్యాఖ్యలు ఉన్నాయని ఆ పార్టీలు ఆరోపించాయి. ఈ మేరకు ప్రధాని చేసిన ప్రసంగాన్ని భారత ప్రభుత్వ మీడియా సంస్థ దూరదర్శన్‌లో ప్రసారం చేయడంపైనా అభ్యంతరాన్ని వ్యక్తం చేశాయి. దేశ ప్రజల్లోకి రాజకీయపరమైన సందేశాన్ని పంపేందుకు ప్రభుత్వ మీడియా సంస్థను ప్రధాని వినియోగించుకోవడం అనేది స్వేచ్ఛా, పారదర్శక ఎన్నికల సూత్రానికి విరుద్ధమని సీపీఎం, సీపీఐ పేర్కొన్నాయి. మార్చి 15 నుంచే అసోం, కేరళ, బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అసోం, పుదుచ్చేరి, కేరళలలో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న, బంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఈ అన్నిచోట్లా ఓట్ల లెక్కింపు, ఫలితాల విడుదల ప్రక్రియ మే 4న జరగనుంది.

# బాణసంచా పరిశ్రమలో పేలుడు 22 మంది మృతి

చర్యలు చేపట్టారు. పేలుడు ధాటికి బాణసంచా తయారీ పరిశ్రమ పూర్తిగా ధ్వంసమైంది. పేలుడు తీవ్రతకు పరిసరాలు కంపించిపోయాయి. సమీప ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 30 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం . ఈ విషాధ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆరా తీశారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లాలని మంత్రులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయాన్ని అందించాలని సూచించారు. మరోవైపు ఈ పేలుడు ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో భారీ ప్రాణనష్టం సంభవించడం తమను ఎంతో కలచివేసిందని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### కారణం ఏమిటి?

తమిళనాడు విరుదునగర్ జిల్లా కాటునార్‌పట్టిలో ముత్తుమాణికంకు చెందిన 'వనజ ఫైర్‌క్రాకర్' ఫ్యాక్టరీ ఉంది. దీనికి ప్రభుత్వ అనుమతి ఉంది. ఈ కర్మాగారంలోని 10కి పైగా గదులు ఉన్నాయి. వాటిలో సుమారు 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. ఈ రోజు సెలవు దినం అయినప్పటికీ, ఫ్యాక్టరీ ముందు భాగంలోని వరాండాలో బాణసంచా తయారీ, ముడి పదార్థాల నిర్వహణ పనులు చేపట్టారు. ఈ క్రమంలోనే ముడి పదార్థాలు ఒకదానికొకటి రాపిడికి గురై ఒక్కసారిగా మంటలు అంటుకున్నట్లు ప్రాథమిక సమాచారం. దీనితో క్షణాల వ్యవధిలోనే మంటలు ఫ్యాక్టరీ అంతటా వేగంగా వ్యాపించి భారీ పేలుడు సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఘటనలో అక్కడికక్కడే 22 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్ర గాయాలతో విరుదునగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. దీనివల్ల మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కాగా, ప్రమాదం జరిగిన తర్వాత ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక, సహాయక దళాలు సహాయక చర్యలు చేపట్టాయి. రెస్క్యూ ఆపరేషన్ పూర్తయిన తర్వాతే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది. కొన్ని రోజుల క్రితమే విరుదునగర్ సమీపంలోని వెంబకోట్టై ప్రాంతంలో జరిగిన బాణసంచా ఫ్యాక్టరీ ప్రమాదంలో నలుగురు మరణించారు. మళ్లీ అదే జిల్లాలో ఇంత భారీ స్థాయిలో ప్రాణనష్టం జరగడం స్థానిక ప్రజల్లో తీవ్ర దిగ్భ్రాంతిని, భయాందోళనలను కలిగిస్తోంది.

## టేక్మాల్‌లో 21న ఆత్మీయ హిందూ సమ్మేళనం

**టీ మీడియా, ఏప్రిల్ 19: టేక్మాల్** ప్రస్తుత సమాజంలో ధర్మ పరిరక్షణ కోసం విశ్వందరినీ సంఘటితం చేయడమే లక్ష్యంగా ఈ నెల 21వ తేదీన మండల కేంద్రంలో 'ఆత్మీయ హిందూ సమ్మేళనం' నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు.



ఆదివారం వారు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కార్యక్రమ వివరాలను వెల్లడించారు. మండల కేంద్రంలోని చంద్రకళ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఉదయం 9:00 గంటలకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. నేటి యువతకు, భావి తరాలకు ధార్మిక విలువలను తెలియజేయాలనే సంకల్పంతో ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక చింతన పెరిగినప్పుడే ధర్మం సురక్షితంగా ఉంటుందని, అందుకోసం హిందూ సమాజం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి శ్రీ గిరి శేషాద్రినాథ్ మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సర్వేశ్వరాంబిక శివయోగి శివాచార్య స్వామివారులి హాజరై భక్తులకు అనుగ్రహ భాషణం చేయనున్నారు. అలాగే ముఖ్య వక్తలుగా మెదక్ విభాగ్ ప్రముఖ్ వడ్డేటి భూమేష్ , మహిళా వక్తగా సేవిక సమితి మెదక్ నగర బౌద్ధిక్ ప్రముఖ్ మహేశ్వరి హాజరై ధర్మ ప్రబోధం చేస్తారని నిర్వాహకులు వివరించారు. కుటుంబ సమేతంగా హాజరుకావాలి. టేక్మాల్ మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని హిందూ బంధువులందరూ భేదభావాలు మరచి, తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## ఎమ్మెల్యే సోషల్ స్టంట్‌లు ఆపండి

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములు

**టీ మీడియా , ఏప్రిల్19, చిన్నచింతకుంట:** ఎమ్మెల్యే సోషల్ స్టంట్ లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములు అసహనం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిపై అసభ్య వ్యాఖ్యలు చేసినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని, లేకుంటే మండలంలో అడుగు పెట్టకుండా అడ్డుకుంటామన్నారు.




దమ్ముంటే అభివృద్ధిలో పోటీ ఆపాలని,తిట్లలో కాదు" అంటూ ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. కేటీఆర్, హరీష్‌రావుల గురించి మాట్లాడే స్థాయి లేకపోతే, ముందుగా సొంత మండలంలోని పర్దిపూర్ రైతులు ఎండిపోతున్న పరిస్థితుల్ని చూసుకోవాలని ఆగ్రహంగా అన్నారు. హామీలు నెరవేర్చాలని, స్కూల్ లేకపోతే ప్రజా ఉద్యమం రైతు బంధు, బోనస్, తొలి బంగారు, స్కూటీలు, పింఛలు వంటి ప్రభుత్వ హామీలు ముందు నెరవేర్చాలని కోట రాములు డిమాండ్ చేశారు. మండలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని వెంటనే మార్చాలని పటిష్టంగా లాంఛనం పెట్టారు. "ఇంట్లా చేయకపోతే ఇక ప్రజాభిప్రాయ సేకరణ ఊపందుకుంటుంది" అంటూ ఫైనల్ వార్నింగ్ నిచ్చారు. ప్రతి గ్రామానికీ బీటీ రోడ్లు వేయించారని, నీవు తిరిగే రోడ్లు అతని చేతివే అంటూ ఎమ్మెల్యేను సైడ్‌కి నెట్టే ప్రయత్నం చేశారన్నారు. సొంత ఊర్లోనే ఎన్నికల్లో మేజారిటీ మాకు వచ్చిందని, ఊకచెట్టు వాగు బ్రిడ్జ్‌పై రోజూ వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతున్న పరిస్థితిలో, దానికి ఎమ్మెల్యే పాత్ర ఏమీ లేదా అని ప్రశ్నించారు. చర్చకు సిద్ధమా? ఎక్కడికి రమ్మంటే వస్తాం, మా అభివృద్ధి చెబుతాం, నీవు చెప్పు అంటూసవాల్ విసిరారు. ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ చిన్నచింతకుంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెలవులు ప్రారంభమైన తొలిరోజే

-ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి

**టీ మీడియా,ఏప్రిల్19,మేడ్చల్** : మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. వేసవి సెలవులు వచ్చిన తొలిరోజే ఇద్దరి విద్యార్థులు ఈతకు వెళ్లి మృత్యువాత పడ్డారు .డబిల్‌పూర్‌కు చెందిన



ఆరుగురు విద్యార్థులు ఆదివారం మధ్యాహ్నం సరదాగా ఈత కొట్టేందుకు గ్రామ పరిధిలోని ఇస్కాన్ టెంపుల్ సమీపంలో ఉన్న గుంతలో ఉన్న నీటిలో ఈత కొట్టేందుకు దిగారు.నలుగురిలో ఇద్దరు లోతులోకి వెళ్లి నీట మునిగి మృతి చెందారు. మృతి చెందిన వారిలో 9వ తరగతి చదువుతున్న ఉమన్(14), ఏడవ తరగతి చదువుతున్న ఇర్ఫాన్(12)గా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీయించారు.

# మార్చిలో భారీగా తగ్గిన వంట గ్యాస్ వినియోగం

- పెట్రోల్, డీజిల్‌కు ఫుల్ డిమాండ్



**టీ మీడియా , ఏప్రిల్19, ఢిల్లీ బ్యూరో:** పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారత్‌లో వంట గ్యాస్ వినియోగంపై పడింది. గృహ వంట గ్యాస్, వాణిజ్య వినియోగదారులకు ఎల్‌పీజీ సరఫరాను తగ్గించడంతో దేశంలో ఎల్‌పీజీ వినియోగం ఏకంగా 13 శాతం పడిపోయింది. 2026 మార్చిలో దేశంలో ఎల్‌పీజీ వినియోగం 2.379 మిలియన్ టన్నులుగా నమోదైంది. గతేడాది ఇదే కాలంలో (2025 మార్చి) వినియోగించిన ఎల్‌పీజీ 2.729 మిలియన్ టన్నులు. దీంతో గతేడాది మార్చితో పోలిస్తే ఈ ఏడాది ఎల్‌పీజీ వినియోగం 12.8 శాతం మేర తగ్గింది. మరోవైపు, దేశంలో చమురు కొరత ఏర్పడుతుందన్న ఆందోళనలో పెట్రోల్, డీజిల్‌కు డిమాండ్ భారీగా పెరిగింది. భారత్ తన ఎల్‌పీజీ అవసరాలలో సుమారు 60 శాతాన్ని దిగుమతి చేసుకుంటోంది. ఈ దిగుమతులు అధిక భాగం హర్మూజ్ జలసంధి ద్వారానే జరుగుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ కలిసి సంయుక్తంగా దాడులు చేయడం, దానికి టెహ్రాన్ ప్రతీకార చర్యల నేపథ్యంలో హర్మూజ్ జలసంధి మూతపడింది. దీంతో సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి భారత్‌కు వచ్చే ఎల్‌పీజీ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో గృహ వంట గ్యాస్ వినియోగదారులకు ఎల్‌పీజీ సరఫరాను కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం హోటళ్లు, పరిశ్రమలు వంటి వాణిజ్య సంస్థలకు ఎల్‌పీజీ సరఫరాను తగ్గించింది. చమురు మంత్రిత్వ శాఖకు చెందిన పెట్రోలియం ప్రణాళిక అండ్ విశ్లేషణ విభాగం ప్రకారం, గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల అమ్మకాలు మార్చిలో 8.1 శాతం తగ్గి 2.219 మిలియన్ టన్నులకు పడిపోయాయి. గృహేతర వినియోగదారులకు ఎల్‌పీజీ అమ్మకాలు దాదాపు 48 శాతం తగ్గాయి. బల్క్ ఎల్‌పీజీ అమ్మకాలు ఏకంగా 75.5 శాతం తగ్గాయి. దేశంలో ఎల్‌పీజీ సరఫరాలు సాధారణంగా ఉన్నాయని, గృహ వినియోగదారుల డిమాండ్ మొత్తం తీరిందని ప్రభుత్వం చేస్తున్న వాదనలతో పోలిస్తే, పీపీఏసీ డేటా తక్కువ ఎల్‌పీజీ వినియోగాన్ని చూపించింది. ఈ కొరతను భర్తీ చేసి, ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోకెమికల్ ఉత్పత్తి నుంచి ఫీడ్‌స్టాక్‌ను మళ్లించాలని రిఫైనరీలను ఆదేశించింది. తద్వారా దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తి 1.1 మిలియన్ టన్నుల నుంచి 1.4 మిలియన్ టన్నులకు పెరిగింది. మొత్తం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఎల్‌పీజీ ఉత్పత్తి 13.1 మిలియన్ టన్నులకు చేరుకుంది. అదే సమయంలో మొత్తం సంవత్సరానికి ఎల్‌పీజీ వినియోగం 6 శాతం పెరిగి 33.212 మిలియన్ టన్నులకు చేరుకుంది.

### కాస్త పెరిగిన ఏటీఎఫ్ అమ్మకాలు

కట్టెలు, ఇతర కాలుష్యకారకాల స్థానంలో స్వచ్ఛమైన ప్రత్యామ్నాయాలను వాడాలనే ప్రభుత్వం విస్తృత ప్రచారం నిర్వహించింది. దీంతో ఇటీవలి సంవత్సరాలలో ఎల్‌పీజీ వినియోగం స్థిరమైన వేగంతో వృద్ధి చెందింది. యుద్ధం కారణంగా అనేక గల్ఫ్ దేశాలలో గగనతలం మూసివేయడం, విమాన సర్వీసులు నిలిచిపోవడంతో జెట్ ఇంధనం (ఏటీఎఫ్) వినియోగం మార్చి నెలలో దాదాపు స్థిరమైన వృద్ధిని మాత్రమే నమోదు చేసింది. గతేడాది ఇదే నెలలో 8,01,000 టన్నుల అమ్మకాలు జరగగా, ఈసారి అది 8,07,000 టన్నులకు చేరింది. యుద్ధ ప్రభావానికి లోనైన ఆ రెండు ఇంధనాలు మినహా పెట్రోల్, డీజిల్ అమ్మకాలలో గణనీయమైన వృద్ధి కనిపించింది. మార్చి నెలలో పెట్రోల్ అమ్మకాలు 7.6 శాతం పెరిగి 3.78 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి. డీజిల్ వినియోగం 8.1 శాతం పెరిగి 8.727 మిలియన్ టన్నులకు చేరింది.పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను ఏటీఎఫ్ అమ్మకాలు 2 శాతం పెరిగి 9.161 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి. పెట్రోల్ వినియోగం 6.5 శాతం పెరిగి 42.586 మిలియన్ టన్నులకు చేరింది. డీజిల్ వినియోగం 3.6 శాతం పెరిగి 94.705 మిలియన్ టన్నులకు చేరుకుంది. పారిశ్రామిక ఇంధనాలైన నాఫ్తా, ఫ్యూయల్ ఆయిల్ వినియోగం వరుసగా 9.9 శాతం, 1.4 శాతం క్షీణతను నమోదు చేసింది. రహదారుల నిర్మాణంలో ఉపయోగించే బిటుమెన్ వినియోగం 2025-26లో 3 శాతం పెరిగి 8.84 మిలియన్ టన్నులకు చేరింది.

## ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలి

- బిఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్





**టీ మీడియా, ఏప్రిల్ 19,ఖమ్మం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి, కార్మికులపై పనిభారాలు పెంచి,ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ఆర్టీసీని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని వెంటనే ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్ల నుపరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఎస్ డబ్ల్యు ఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం ఖమ్మం మంచికంటి భవనంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు,కేంద్ర,రాష్ట్ర కార్మిక,ప్రజాసంఘాల నాయకులతో గుండు మాధవరావు అధ్యక్షతన ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో.. రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రధాన వక్తగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ సంక్లిష్ట పరిస్థితుల్లో ఆర్టీసీలో సమ్మె జరుగుతుందని ఆర్టీసీ కార్మికులంతా విశాల ఐక్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం లేబర్ కోడ్ ల అమలు విషయంలో స్పష్టతనీయడం లేదని,2017 వేతన ఎరియర్స్ చెల్లింపుల్లోనూ, 2021 మరియు 2025 వేతన సవరణల విషయంలోనూ ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఉందని ఆక్షేపించారు. సమ్మె డిమాండ్లను పరిష్కరించి, ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఆర్టీసీ రక్షణ,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు అండగా సిఐటియు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ప్రజల్లో భాగమైన ఆర్టీసీ కార్మికులకు అండగా ఉద్యోగులు,వ్యాపారులు, విద్యార్థులు,ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు సమ్మెకు మద్దతునీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ గౌరవాధ్యక్షులు బీవీ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల విజ్ఞప్తులు,వినతి పత్రాలు ఇచ్చిన తర్వాతనే సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా నే సమ్మె లోకి నెట్టి వేయబడ్డామన్నారు. వామపక్ష కార్మిక సంఘమైన సిఐటియు సమ్మెలో ప్రత్యక్ష పోరాటం లోకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో గుండు మాధవరావు సమావేశపు నోటు ప్రవేశపెడితూ ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీస్ ఇచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీసం చర్చలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని,సమ్మెను విచ్ఛిన్నం చేసే చర్యలు విడనాడాలని,విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీ కార్మికుల ఉద్యోగానికి వస్తున్న ప్రమాదాన్ని నివారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య లు ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావ సందేశం ప్రకటించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్,ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్. నవీన్ రెడ్డి భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు వెంకటరమణ,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం డిపో కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు, ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు మృతి

**టీ మీడియా,ఏప్రిల్19, ఖమ్మం రూరల్:** తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు మృతిచెందిన ఘటన మండలంలోని చింతపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన ఎనిగళ్ల వీరభద్రం (48) గత కొన్నేళ్లుగా తాడిచెట్లు ఎక్కూతూ జీవనం సాగిస్తున్నాడు. రోజూ మాదిరిగానే ఆదివారం సాయంత్రం తాడిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ఒక్కసారిగా మోకు జారి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంటి పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, గౌడ సంఘ ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.



## చెరువు తూములను ధ్వంసం చేసిన చేపల కాంట్రాక్టర్

**టీ మీడియా,ఏప్రిల్19, తిరుమలాయపాలెం :** చెరువులో చేపలు పట్టేందుకు చెరువు తూములను ధ్వంసం చేసిన చేపల కాంట్రాక్టర్‌పై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలులో జరిగిన ఘటనా వివరాలను ఇరిగేషన్ శాఖ ఏఈ రామకృష్ణ వెల్లడించారు. బీరోలు పెద్ద చెరువు రెండు తూములను చేపల కాంట్రాక్టర్ శివ, మత్స్య సొసైటీ సభ్యులు హరినాథ్, తురక మల్లయ్య , తదితరులు ధ్వంసం చేసినట్లు చెప్పారు. గత నెలలో ఒక తూమును ధ్వంసం చేయగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. వారిపై కేసు నమోదు అయినప్పటికీ రెండో సారి కూడా తూములను ధ్వంసం చేసి నీటిని బయటికి పంపేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, పోలీసులు ధ్వంసమైన తూములను పరిశీలించారు. తూములను ధ్వంసం చేసిన చేపల కాంట్రాక్టర్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



## సుంకరి హిమబిందుకు ఆత్మీయ అభినందన

**టీ మీడియా,ఏప్రిల్19,మహబూబాబాద్:** మహబూబాబాద్ మండలం నడివాడ గ్రామానికి చెందిన సుంకరి హిమబిందు మహబూబాబాద్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బైపీసీ చదివి 985/1000 రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫలితం సాధించిన నేపథ్యంలో ఆ విద్యార్థిని స్వగ్రామం నడివాడలోని ఆమె ఇంటివద్ద 'గుడ్ ఫ్రెండ్స్' సభ్యులు 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అభినందించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ ఎస్ఐ దీపికా రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ లక్ష్య సాధన కోసం సంకల్పబలంతో ముందుకు వెళ్లాలన్నారు. హిమబిందు మట్టిలో మాణిక్యమని, గ్రామీణ ఆణిముత్యమని కొనియాడారు. నేడు ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివిన విద్యార్థులు భవిష్యత్ సమాజ నిర్మాణానికి పునుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల కళాశాద్యార్థులు భవిష్యత్ సమాజ నిర్మాణానికి పునుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, అధ్యాపకులు చొప్పరి శ్రీనివాస్, గుడ్ ఫ్రెండ్స్ సభ్యులు గాంతి దేవేందర్ రెడ్డి, మేడ వెంకటేశ్వర్లు, మైస శ్రీనివాసులు, బానోత్ కిషన్, గుగులోత్ దేవుసింగ్, తోడేటి వెంకన్న, వాసం నాగేశ్వర్ రావు, బీ.కిషన్, శంకర్, బూర్ల ప్రభాకర్, నడివాడ గ్రామ సర్పంచ్, 'మా' అసోసియేషన్ బాధ్యులు మందుల రఘు తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ పరిసరాల్లో సిగరెట్, గుట్కా నిషేధం

**టీ మీడియా, ఏప్రిల్ 19,హైదరాబాద్:** ఆపరేషన్ సేఫ్ స్కూల్ పేరుతో విద్యాసంస్థల దగ్గర ఉండే పాన్ షాపుల వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ టాస్కోర్స్,స్పెషల్ టీం, హెచ్ న్యూ మొత్తం 5000 మంది సిబ్బంది ఈ రైడ్ లో పాల్గొన్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో ఉన్న 500కు పైగా పాన్ షాపుల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్లలోపు పొగాకు ఉత్పత్తులు విక్రయించ కూడదని సీపీ సజ్జనార్ ఆదేశించారు. అలా విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నారని తమకు పలు ఫిర్యాదులు అందుతున్నాయని ప్రస్తావించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెంది తమకు విద్యాదులు చేశారని సీపీ సజ్జనాద్ పేర్కొన్నారు. తమ పోలీస్ సిబ్బంది కూడా కిరాయ్ ఆపరేషన నిర్వహించారని.. పొగాకు ఉత్పత్తులు స్కూటి విద్యార్థులకు అమ్ముతున్నట్లు తమ విచారణలో నేలిందని చెప్పుకొచ్చారు. సూళ్ల వద్ద కొన్ని రోజుల నుంచి నిఘా పెట్టారుని.. ఈరోజు ఐదు వేలమంది పోలీసులతో స్పెషల్ డ్రైవ్ సజ్జనార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించానని తెలిపారు. పొగాకు ఉత్పత్తులను విద్యార్థులు తీసుకోవడం మొదలు పెడితే డ్రగ్స్ వైపు అవకాశం ఉంటుందని అన్నారు. వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని సీపీ సజ్జనార్ పేర్కొన్నాడు. బ్యాన్ అయిన పాన్ మసాలాలు, గుట్కాలు వంటివి ఎవరైనా అమ్ముతున్నారా అనే విషయాలపై ఆరా తీస్తున్నారు.






### తెలంగాణ మోడల్ స్కూల్

## ప్రవేశ పరీక్ష ప్రశాంతం

**టీ మీడియా,ఏప్రిల్19,సింగరేణి(కారేపల్లి):** తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్షలు ఆదివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. రెండు కేంద్రాల్లో పరీక్షలను కట్టుదిట్టమైన ఏర్పాట్లతో నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. 6 వ తరగతికి సంబంధించి మొత్తం 473 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 361 మంది హాజరయ్యారు. 112 మంది గైర్హాజరైనట్లు ఎంఇఓ దుగ్గిరాల జయరాజు తెలిపారు. అలాగే 7, 8, 9, 10 తరగతులకు గాను 350 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 270 మంది పరీక్షలకు హాజరయ్యారు. 80 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో తగిన భద్రతా ఏర్పాట్లు చేసి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాల పంపిణీ, పరీక్ష నిర్వహణ అన్ని విధాలుగా సజావుగా సాగినట్లు తెలిపారు. విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకొని పరీక్షలను రాయగా, పర్యవేక్షకులు నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేసినట్లు చెప్పారు. మొత్తం పరీక్షా ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సాఫీగా పూర్తయ్యిందని ఎంఇఓ దుగ్గిరాల జయరాజు తెలిపారు.



## సింగరేణిలో మొక్కజొన్న రైతుల అగచాట్లు

- 8,000 ఎకరాల సాగు.. ఒక్క కేంద్రంలో కొనుగోలు

**టీ మీడియా,ఏప్రిల్19,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి ఏజెన్సీ మండలంలో సుమారు 8,000 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతున్నప్పటికీ, కొనుగోళ్ల కోసం ఒక్క కేంద్రం మాత్రమే ఏర్పాటు చేయడం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. దూరప్రాంతాల నుంచి పంటను తరలించడం భారంగా మారడంతో పాటు, రోజులు తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొని అవకాశం లేకపోలేదు. ఈ పరిస్థితిని దళారులు అవకాశంగా మార్చుకుని తక్కువ ధరలకు పంటను కొనుగోలు చేస్తూ రైతులను నష్టపరుస్తున్నారు. అధికారులు సమస్యను గమనిస్తున్నప్పటికీ తగిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కూడా స్పందించకపోవడంతో రైతుల సమస్యలు మరింత పెరిగాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండలంలో మరిన్ని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.




## రెచ్చిపోయిన కానిస్టేబుల్..

- స్కూటీ కొట్టేసి, అడిగితే ఓనర్‌పై దాడి

**టీ మీడియా,ఏప్రిల్19,హైదరాబాద్ :** లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కానిస్టేబుల్ రెచ్చిపోయాడు. జిమ్ ముందు పార్క్ చేసిన స్కూటీని కొట్టేయడమే కాకుండా.. ఇదేంటని ప్రశ్నించిన ఓనర్‌పై దాడికి దిగాడు. వివరాల్లోకి వెళ్తే.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ జిమ్‌లో అన్నదమ్ములు కోచింగ్ వెళ్తున్నారు. జిమ్ ముందు తమ రెడ్ కలర్ యాక్టివాను పార్క్ చేసి వెళ్లారు. అయితే యాక్టివాకు సైడ్ లాక్ వేయకపోవడంతో పార్కింగ్ నుంచి దాన్ని తీసుకుని వెళ్లిపోయాడు. జిమ్ నుంచి బయటకొచ్చిన అన్నదమ్ములు తమ స్కూటీ కనబడకపోవడంతో కంగారుపడిపోయారు. చుట్టుపక్కల వెతకగా సమీపంలోని ఓ టీ స్టాల్ దగ్గర తమ స్కూటీ కనబడింది. దీంతో అక్కడకు వెళ్లిన అన్నదమ్ములు అది తమ స్కూటీ అని.. ఇచ్చేయాలని అడిగారు. వారు మాట్లాడుతుండగానే.. సదరు వ్యక్తి, అతని స్నేహితులు దాడికి దిగారు. నేనే రా పోలీసు.. హెడ్ కానిస్టేబుల్‌ను నేను.. నేను ఏది చేసినా నడుస్తుంది.. ఏం పీకుతావ్ నువ్వు అంటూ నోటికొచ్చినట్లు దుర్భాషలాడుతూ స్కూటీ ఓనర్ బ్రదర్స్‌పై దాడికి దిగారు. దీంతో ఈ ఘటనపై బాధిత అన్నదమ్ములు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కానిస్టేబుల్ ఎవరా అని పోలీసులు ఆరా తీస్తున్నారు.